MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 13-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడం కోసం

# కృషి చేయాలి




- ప్రధానమంత్రి ఉచిత సలహాలు మానుకోవాలి...
- విదేశాంగ వైఫల్యమే సంక్షోభానికి మూలం...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలి ....
- చౌటుప్పల్ లో సిపిఐ ఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశాలు...
- సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి
- కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్..



## తెలంగాణ డిజిపి సి.వి. ఆనంద్ ని కలిసిన యూఎస్ఏ సంస్థ అధినేత రామ్ నాయక్..

**క్రైమ్ మిర్రర్ (రంగారెడ్డి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర నూతన డి జి పీ గా ఇటీవల బాధ్యతలు నిర్వహిస్తున్న సి.వి. ఆనంద్, ఐపీఎస్ ని ఈ సోమవారం లక్డికాపూల్‌లోని తెలంగాణ రాష్ట్ర డిజిపి కార్యాలయంలో యూఎస్ఏకు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ రేసాఫ్ట్ గ్లోబల్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ కొర్ర రామ్ నాయక్ తన కుమారుడు కుష్వంత్ నాయక్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన సి.వి. ఆనంద్ ని రామ్ నాయక్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీస్ శాఖ చేపడుతున్న సేవలను ఆయన ప్రశంసించారు. ప్రజల భద్రత, సాంకేతిక ఆధారిత పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ పోలీస్ శాఖ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిజిపి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ అనిత

### జైపూర్ పవర్ ప్లాంట్‌లో వైద్య శిబిరం నిర్వహణ

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ






## కాంగ్రెస్ పాలనలో అన్నదాతకు 'అరిష్టమే'!

## బిఆర్ఎస్ కంటే ఘోరంగా 'తరుగు' దందా?

'న్యాయం' చేస్తామన్న హస్తం.. రైతుల కడుపు కొడుతున్న వైనం!

# ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జైపూర్, మే 12 ( క్రైమ్ మిర్రర్ )జిల్లాలో ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ ఎస్. అనిత సూచించారు. మంగళవారం జైపూర్ పవర్ ప్లాంట్‌లో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన వైద్య ఆరోగ్య అవగాహన సదస్సుకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా పవర్ ప్లాంట్ సిబ్బంది, అధికారులకు పలు సూచనలు చేశారు.

**వ్యాధులపై అవగాహన**

అసంక్రమణ వ్యాధులైన బీపీ, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. వాతావరణ మార్పుల వల్ల వచ్చే సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ముఖ్యంగా 14 ఏళ్లు నిండిన బాలికలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా ముందస్తుగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం ఆయుష్ ఆధ్వర్యంలో యోగా, మెడిటేషన్ ప్రాముఖ్యతను వివరించారు.

**ఆరోగ్య కేంద్రంలో తనిఖీ.**

అనంతరం జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) సందర్శించిన డీఎంహెచ్ఓ.. అక్కడ అందుతున్న సేవలపై అసహనం వ్యక్తం చేయకుండా, సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. వ్యాక్సినేషన్ నిల్వలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాలని స్పష్టం చేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంచేలా జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ముస్తాఫా, సింధూర, పద్మజ, సీహెచ్ఓ రాజిరెడ్డి, పవర్ ప్లాంట్ అధికారులు, భద్రతా సిబ్బంది మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడం కోసం కృషి చేయాలి

చౌటుప్పల్,మే12, క్రైమ్ మిర్రర్:




మోదిఉచిత సలహాలు మానుకొని విదేశాంగ వ్యవహారాలను సరిదిద్దుకోవాలని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో మంగళవారం జరిగిన సిపిఐఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభ సూచికగా ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎండి పాషా పార్టీ జెండాను ఆవిష్కరించారు. రొడ్డ అంజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అమెరికా ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ పై చేస్తున్న ఆక్రమణ యుద్ధం ప్రభావంతో దేశంలో పెట్రోల్,డీజి ల్ గ్యాస్ నిత్యవసర ధరల పెరుగుదల కారణం అయినప్పటికీ విదేశాంగ వ్యవహారాలు మోడీ వైఫల్యాలతోనే దేశంలో ఈ పరిస్థితి నెలకొందన్నారు. అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్న ఇరాన్ రష్యాతో వ్యాపార సంబంధాలను వదిలేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు ప్రధానమంత్రి మోడీ మోకారిల్లుతున్నడు తద్వారా అతి చౌక కు రావలసిన గ్యాస్,డీజిల్,పెట్రోల్ కొరత ఏర్పడి ధరలు పైపైకి ఎగబాకుతున్నాయని అయన ఆందోళన వ్యక్తం చేశారు. విదేశాంగ వైఫల్యం చెంది నేడు మోదీ ప్రజలకు ఉచిత సలహాలు ఇస్తున్నారన్నారు. ప్రజలకు కావలసింది ఉచిత సలహాలు కాదని, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంకోసం కృషి చేయాలన్నారు. ఒకప్పుడు చట్టసభల్లో సమావేశాలు జరుగుతున్నాయంటే ప్రజలకు మేలు జరుగుతుందని అందరు భావించేవాళ్లు కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి మారిందని చట్టసభలు ఏర్పాటు చేసి ప్రజలు సాధించుకున్న హక్కులను హరించడానికి చట్టాలను సవరిస్తున్నారని చెప్పారు. దేశంలో ఉన్న 29 చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్లను ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేస్తున్నారని తద్వారా ప్రజల హక్కులపై దాడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ చట్టం, విత్తన చట్టం ద్వారా రైతులకు ఆ చట్టాలు గుది బండగా మారాయని చెప్పారు. దేశంలో మైనార్టీలకు ఎస్సీ ఎస్టీ బీసీలకు వ్యతిరేకంగా పాలన సాగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టాడని చెప్పారు. దేశంలో డీలిమిటేషన్ చేసి తన అనుకూలమైన ఎంపీ ఎమ్మెల్యే స్థానాలను పెంచుకునేందుకు

మహిళా బిల్లు.ముసుగులో ప్రవేశపెట్టి ప్రతిపక్షాల ఐక్యతతో బిల్లు వీగి పోయిందన్నారు. నరేంద్ర మోడీ కార్మిక, మహిళా వ్యతిరేకి అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఎలక్షన్ల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి కేవలం ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే అమలు చేస్తూ దళితులకు ఇస్తామన్న 12 లక్షల దళిత బంధు కూలీలకు ఇస్తామన్న 12000, కౌలు రైతులకు ఇస్తామన్న 12,500 మహిళలకు ఇస్తామన్న 2500, కళ్యాణ్ లక్ష్మి తో పాటు తులం బంగారం అమలు జరగలేదన్నారు,.

**చమురు నిలువల కోసం యుద్ధం:**

**కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య**

పెట్టుబడి సామ్రాజ్యవాద దేశాలలో సమస్యలు పెరిగిపోతున్నాయని ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు తమరు నిల్వలు ఉన్న దేశాలపై దాడి చేస్తూ అమెరికా ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ పై దాడి చేస్తుందని పేర్కొన్నారు. అమెరికాలో సైతం సోషలిస్టు పార్టీ 51% ఓట్లతో ట్రంపు అభ్యర్థిపై గెలుపొందినట్లు చెప్పారు. అమెరికాతో ఉన్న ఆదాని అంబానీల వ్యాపారం కొనసాగించడం కోసం మోదీ ట్రంప్ కు దాసోహం అయ్యారని చెప్పారు. 140 కోట్ల ప్రజల ఆత్మ అభిమానాన్ని అమెరికాకు తాకట్టు పెట్టారని, అత్యంత సన్నిహితమైన ఇరాన్ దేశంపై ఇజ్రాయిల్ అమెరికా దాడి చేస్తే కనీసం ఖండించే పరిస్థితి లో కూడా మోడీ లేరని ఆవేదన వ్యక్తం చేశారు.

**స్థానిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కండి:**

**రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్**

పాలకుల నిర్లక్ష్యంతో అనాదిగా గ్రామాలలో పాతుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలన్నారు. ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించినట్లు చెప్పారు. అనేక సమస్యలు బహిర్గతమయ్యాయని అప్పు లేని కుటుంబం ఒక్కడు కూడా లేదని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు శరణ్యమని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణ...

# కాంగ్రెస్ పాలనలో అన్నదాతకు 'అరిష్టమే'! బిఆర్ఎస్ కంటే ఘోరంగా 'తరుగు' దందా?

జగిత్యాల జిల్లా (క్రైమ్ మిర్రర్ బ్యూరో):

“మార్పు కావాలి - కాంగ్రెస్ రావాలి” అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన హస్తం ప్రభుత్వం, రైతులకు మేలు చేయడం పక్కన పెట్టి, వారిని నిలువునా ముంచేస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా అక్రమాలు జరిగినప్పటికీ, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో 'తరుగు' పేరుతో జరుగుతున్న దోపిడీ హద్దులు దాటిపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బిఆర్ఎస్ హయాం కంటే దారుణం!**

?గత ప్రభుత్వంలో తూకాలపై కొంత పర్యవేక్షణ ఉండేదని, కానీ ఇప్పుడు మిల్లర్లు మరియు దళారులు బరితెగించి రైతుల శ్రమను కొల్లగొడుతున్నారని క్షేత్రస్థాయి పరిస్థితులు చెబుతున్నాయి.రికార్డు స్థాయిలో కోతలు: గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు ప్రతి క్వింటాల్‌పై ఏకంగా 8 నుండి 9 కిలోల వరకు తరుగు తీస్తున్నారని.?నిలువు దోపిడీ లెక్కలివే: ఒక్కో బస్తాపై 3 కిలోల చొప్పున, ఒక లారీకి 15 క్వింటాళ్ల ధాన్యాన్ని మిల్లర్లు అక్రమంగా కాజేస్తున్నారు.

?వేలల్లో నష్టం: ఒక్క లారీ ధాన్యానికి గానూ రైతుకు రూ. 35,835/- నష్టం వాటిల్లుతోంది. ఒక గ్రామం మొత్తం మీద చూస్తే ఈ దోపిడీ రూ. 25 లక్షలు దాటుతోందంటే, పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**హస్తం సర్కార్‌పై మండిపడుతున్న రైతాంగం!**

?రైతులకు న్యాయం చేస్తామని, మద్దతు ధర ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు మిల్లర్ల నుండి అందుతున్న భారీ కమీషన్ల మత్తులో జోగుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

**కమీషన్ల కోసమే మౌనమా?:**

మిల్లర్ల దగ్గర పర్సంటేజీలు తీసుకుంటున్నందుకే, కొనుగోలు కేంద్రాల వద్ద జరుగుతున్న ఈ 'మహా దోపిడీ'ని పాలకులు ఆపడం లేదనేది బహిరంగ రహస్యం.

?నాడు - నేడు: “బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే మెరుగైన పాలన అందిస్తామన్నారు, కానీ ఇప్పుడు మా పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది” అని రైతులు శాపనార్థాలు పెడుతున్నారు. తరుగుకు ఒప్పుకున్నా కూడా లారీలు దించుకోవడానికి రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని వారు వాపోతున్నారు.

**అధికారులు - పాలకులు ఏకమై..**

?సివిల్ సప్లై అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు మరియు మంత్రులు ఒక మాఫియాగా ఏర్పడి రైతుల రక్తాన్ని జుర్రుకుంటున్నారని జిల్లాలో చర్చ జరుగుతోంది. న్యాయం చేయాల్సిన హస్తం ప్రభుత్వమే రైతు గొంతు కోస్తుంటే, ఇక ఎవరికి మొరపెట్టుకోవాలని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. గత ప్రభుత్వాల కంటే గొప్పగా చేస్తామన్న మాటలను నిలబెట్టుకోవాలి. తక్షణమే తరుగు మాఫియాను అరికట్టకపోతే, పాలకులు రైతుల ఆగ్రహం రుచి చూడక తప్పదు.

క్రైమ్ మిర్రర్

# భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలి

## - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి



**భువనగిరి, మే 12(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో ఐదు మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ పేదలందరికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరిలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి మండల మహాసభలో ముఖ్య అతిథులుగా యాదగిరి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు భూమి లేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ఇస్తానని రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అందరికీ ఇందిరమ్మను అని చెప్పి కొందరికి ఇచ్చారని ఇప్పటికైనా ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి అందరికీ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేసినారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు కుటుంబ పోషణ కోసం కీలకంగా ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని కూడా ఎత్తివేయాలని కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని ఈ కుట్రలను గ్రామీణ వ్యవసాయ కూలీలు తిప్పి కొట్టాలని ఈ నెల 15న దేశవ్యాప్తంగా ఉపాధి హామీ రక్షణ కోసం నిర్వహిస్తున్న గ్రామీణ సమ్మెలో ఉపాధి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 15 మందితో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నోముల జ్యోతి, కార్యదర్శిగా పల్లెర్ల అంజయ్య, ఉపాధ్యక్షులుగా కొండపురం యాదగిరి, మాణిక్యం, సహాయ కార్యదర్శులుగా కూకుట్ల చొక్కామారి, నరాల చంద్రయ్య, బొల్లెపల్లి కిషన్ మిగతా 8 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమం ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ముత్యాలు, బోడ ఆంజనేయులు, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల బహిరంగ సభను జయప్రదం చేయండి

**- కొండమడుగు నర్సింహ్మ పిలుపు**



**బీబీనగర్, మే 12(క్రైమ్ మిర్రర్):** ఈనెల 18, 19 తేదీలలో రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభల సందర్భంగా 18వ తేదిన సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్న బహిరంగలో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, పేదలు, కౌలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. మంగళవారం బీబీనగర్ మండల కేంద్రంలోని కూలీ వాడలో జిల్లా మహాసభల " కరపత్రం " ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక కూలీ, భూమి, ఉపాధి, సంక్షేమం, విద్య, వైద్యం, కూలీ పేటలో అభివృద్ధిపై నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తూ వ్యవసాయ కూలీలకు అండగా సంఘం నిలిచిందని తెలిపారు. నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలుకొని నేటివరకు భూమిలేని ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ భూములను పంచాలని కోరుతూ అనేక ఉద్యమాలు నిర్వహించి భూములలో జండాలు పాతి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉన్నదని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడంలో కూడా సంఘం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. కానీ మోడీ బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న ఉపాధి హామీని రద్దు చేయడానికి అనేక కుట్రలు చేస్తుందని ఆ కుట్రలను నిరంతరం కూలీలను సమీకరించి తిప్పి కొడుతుందని అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలను, ఉద్యమాలను ఈ మహాసభల సందర్భంగా సమీక్షించుకొని రానున్న కాలంలో వ్యవసాయ కార్మికుల, పేదల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం చేపట్టబోయే ఉద్యమాలను రూపొందిస్తామని తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా 18 వ తేదిన సాయంత్రం 5 గంటలకు రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెకట్రాములు, ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి పాల్గొని ప్రసంగిస్తారని బహిరంగ సభలో వివరకాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని, 19న నిర్వహించే ప్రతినిధుల మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం అన్ని మండలాలకు సంబంధించిన నాయకత్వం పాల్గొనాలని నర్సింహ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొలిచెలిమి ప్రసన్న, కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల నాయకులు బండారు శ్రీరాములు, గ్రామ నాయకులు, వ్యవసాయ కార్మికులు సాకలి మంజుల, కుమారి, పేరబోయిన బాల్ నర్సింహ, కొలిచెలిమి గండయ్య, సాకలి శివ, బాలరాజు, ధ్రువచంద్ర, ఈశ్వర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కొలనుపాక నుండి కొండగట్టుకు హనుమాన్ భక్తుల పాదయాత్ర

**ఆత్మకూరు(ఎం)మే12/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక నుండి హనుమాన్ మాలధారులు కొండగట్టు అంజన్న సన్నిధికి పాదయాత్రగా బయలుదేరారు. 41 రోజుల పాటు నియమనిష్ఠలతో దీక్ష పూర్తి చేసుకున్న స్వాములు,ఇరుముడి కట్టుకొని హనుమాన్ నామస్మరణతో పాద యాత్రను కొనసాగిస్తున్నారు. ఈ పాదయాత్ర 4 రోజుల పాటు కొనసాగుతుందని హనుమాన్ భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, వెంకటేష్, భరత్, సన్నీ, తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.

# తుంగతుర్తి ప్రజల ఆశీస్సులతో ముందుకు వస్తున్నా దామరోజు వీరాచారి



**ఆత్మకూరు(ఎం)మే 12/క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని సర్వం కోల్పోయిన ఉద్యమ కారుడిగా ప్రజల మధ్యకు వస్తున్నానని తెలంగాణ ఉద్యమకారుడు దామరోజు వీరాచారి తెలిపారు. త్వరలోనే కల్వకుంట్ల కవిత స్థాపించిన టీఆర్ఎస్ పార్టీలో చేరనున్న ట్లు, అలాగే తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేశానని, ఉద్యమమే తనకు ఊపిరిగా మారిందని అన్నారు. కానీ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పదవులు తనకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికం నుండి ప్రజల్లోకి వచ్చి రాజకీయాల్లో అడుగుపెట్టిన వ్యక్తిని, కష్టం విలువ తెలిసిన వాడిని, ప్రజల సమస్యలు నాకు బాగా తెలుసు, అందుకే తుంగతుర్తి ప్రజల నమ్మకంతో మీ ముందుకు వస్తున్నాను. మోత్కూరు ముద్దుబిడ్డగా నన్ను ఆశీర్వదించి ఒక అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను అని దామరోజు వీరాచారి విజ్ఞప్తి చేశారు. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# కుటుంబ సమేతంగా శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**ఆత్మకూరు(ఎం),మే12/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మంగళవారం రోజున ఉదయం తిరుపతి-తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్.





## నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం

**ఆత్మకూరు(ఎం),మే12/క్రైమ్ మిర్రర్:** నిరుపేద కుటుంబానికి చెందిన కుమ్మరి కుంట్ల నర్సింహా -పద్మ దంపతుల ఏకైక పుత్రిక మాధవి వివాహం బుధవారం రోజు ఉండడంతో ఆ కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితిని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనితకి సర్పంచ్ ఇంద్రాల అంజయ్య వివరించి ఆర్థిక సహాయం ఇప్పించడం జరిగింది మరియు బుధవారం రోజున వివాహానికి రావలసిందిగా ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, కుమ్మరికుంట్ల ఆగయ్య,కదిరే చింటూ,ఉప్పలయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### - ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పారాయణాన్ని వినాలి



**మియాపూర్ క్రైమ్ మిర్రర్:** హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజు మియాపూర్ మక్త మహబూబ్‌పేట్ హనుమాన్ టెంపుల్‌లో నిర్వహించిన శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం భక్తుల గోవింద నామస్మరణలతో అత్యంత వైభవంగా నిర్వహించారుకాలనీ వాసులు, యువత, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి భావంతో పారాయణం నిర్వహించి శ్రీ ఆంజనేయ స్వామివారి కృపాకటాక్షాలను పొందారు.
సంకటమోచనుడు శ్రీ ఆంజనేయ స్వామివారి ఆశీస్సులు ప్రతి ఇంటిపై ఉండాలని అలాగే ప్రతి శనివారం సాయంత్రం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించబడుతుందని, కావున భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు, గ్రామస్తులు కోరారు.

## తిమ్మాపురం గ్రామంలో హనుమాన్ జయంతి

**ఆత్మకూరు(ఎం),మే12/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో మంగళవారం రోజున హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.



# ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్ల మొక్కజొన్న రైతులపై క్వింటా కు రెండు వందల రూపాయలు అదనపు భారం

### ధాన్యం తరుగు పేరు తో క్వింటాకు 240 రూపాయలు

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయకపోవడం వల్ల మొక్కజొన్న క్వింటాకు 200 ధాన్యం క్వింటాళ్ల కు 240 రూపాయలు రైతులపై అదనపు భారం పడుతుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా అన్నారు. మంగళవారం కొత్తగూడెం లో తెలంగాణ రైతు సంఘం బృందం రైతులు ఇంటి, ఇంటి కి వెళ్ళి సమస్యలను అధ్యయనం చేశారు . ఈ సందర్భంగా ఎర్రబోయిన లింగయ్య భవన్ లో జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా మాట్లాడుతూ రబీ సీజన్లో మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు కాస్తున్నారు అని అన్నారు, కొనుగోలు కేంద్రాల నుంచి మొక్కజొన్న, ధాన్యం ఎగుమతి కాక రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది అని అగ్ని ప్రమాదాలు, అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని దీనికి తోడు వెయిటింగ్ పేరు తో మొక్కజొన్న క్వింటాకు 100 నుంచి 120 రూపాయలు, లారీ కి రోజుకు రెండు వేల రూపాయలు అదనపు భారం పడుతుందని అన్నారు, ధాన్యం క్వింటాళ్ల కు పది కేజీల తరుగు తీసి వేయిటకు అంగీకరించిన రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు అని అన్నారు. ముగ్గురు మంత్రులు కూడా జిల్లా లో రైతులు పడుతున్న ఇక్కట్లను పరిష్కారం చేయకుండా దాటవేత వైఖరి తో ఉండటం వల్ల ఎక్కువ నష్టం జరుగుతుందని అన్నారు, మొక్కజొన్న, వరి ధాన్యం బస్తాల ఎగుమతి కి అవసరమైన లారీలు అందుబాటులో ఉంచాలని, గోదాములు, మార్కెట్ షెడ్లు ఒకే సమయంలో ఎక్కువ చోట్ల మొక్కజొన్న దిగుమతి కి అవకాశం ఇవ్వాలి అని అన్నారు, ధాన్యం తరగు లేకుండా కొనుగోలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులు చెమటోడ్చి పండించిన పంట మధ్యవర్తులు జేబులు నింపుతుంది అని అన్నారు, రైతులు పడుతున్న ఇక్కట్ల పరిష్కారం కోసం పోరాటం తప్ప మరో మార్గం లేదని రైతు ఉద్యమం లో రైతులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రబోయిన ఉపేందర్ మెర్రి మేకల అమరయ్య చామకూరి రామారావు మద్రరబోయిన మంగయ్య మెర్రి మేకల వెంకన్న ఎర్రబోయిన సత్యనారాయణ జకుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామ్ సేన ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు



**ఆత్మకూరు(ఎం),మే12/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వాగు నది తీరాన కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామ్ సేన ఆధ్వర్యంలో హనుమాన్ జయంతోత్సవాలు ఘనంగా ఆలయ కమిటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి అంజనేయులు మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్క హనుమాన్ భక్తుడు పై ఉన్నదని అన్నారు. శ్రీరామ్ సేన ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఆలేరులో హనుమాన్ జయంతోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అలాగే శ్రీరామ్ సేన ఆలేరు ఆధ్వర్యంలో 25 అడుగుల భగవద్వజాన్ని స్థానిక ఆలేరు మున్సిపాలిటీ ఐదవ వార్డ్ కౌన్సిలర్ శివాజీ సేన అధ్యక్షుడు పాశికంటి సంపత్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి హైందవ సోదరుడు హిందూ సనాతన ధర్మాన్ని రక్షించాలని, గోమాతలను వధ శాలలకు తీసుకెళ్లే రాక్షసుల అంతం చూడాలని శ్రీరామ్ సేన బజరంగ్దళ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ హనుమాన్ జయంతో సభ కార్యక్రమంలో శ్రీరామ్ సేన అధ్యక్షుడు మైదాశీ భాస్కర్ ప్రధాన కార్యదర్శి పేరపు ఆనంద్ అభయ ఆంజనేయస్వామి దేవాలయ అధ్యక్షుడు ఆలేటి ఎలేందర్ మరియు జనరల్ సెక్రెటరీ కుంతవతు కమలాకర్ ఆలయ కమిటీ కార్యదర్శి అలేటి శ్రీకాంత్ ప్రచార కార్యదర్శి పడకంటి చంద్రశేఖర్ బజరంగ్దళ్ ఆలేరు కన్వీనర్ కొమ్ము శ్రావణ్ ఉపాధ్యక్షుడు జూకంటి సంపత్ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బల్ల హరీష్ చింతకింది వినయ్ సామల వినీత్ కౌతారపు సాయి మెరుగు భాను చింతగింది శ్రీధర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చౌటుప్పల్, మే 12,క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సిఐ మన్మధ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం... తూప్రాన్ పేట గ్రామానికి చెందిన బక్కతట్ల జంగయ్య ( 57) ఈనెల 12వ తేదీ మంగళవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో తన ప్యాషన్ ప్లస్ బైక్ నెంబర్ ఏపీ 24 ఏబీ 3273 గలదానిపై తన వ్యక్తిగత పనులపై తూప్రాన్ పేట నుండి హైదరాబాద్ వెళ్తుండగా మార్గం మధ్యలో దాదాపు ఉదయం 11 గంటల సమయంలో తూప్రాన్ పేట్ పరిధిలోని భాస్కర్ ఆగ్రో కెమికల్ కంపెనీ ముందుకు రాగానే అతనికి ఎదురుగా అకస్మాత్తుగా గుర్తుతెలియని బిచ్చగాడు అడ్డం రాగా అతనిని ఢీకొట్టగా వారిద్దరూ రోడ్డుపై కింద పడిపోగా బక్కతట్ల జంగయ్యకి తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మరణించినట్లు



తెలిపారు. బిచ్చగాడికి పలుచోట్ల గాయాలు కాగా అతనిని స్థానికులు వెంటనే అంబులెన్స్ ద్వారా చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. బక్కతట్ల జంగయ్య మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రి మార్చ్యురీ గదికి తరలించి,జంగయ్య కొడుకు బక్కతట్ల నరేష్ ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన్నట్లు సీఐ తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**రాజశేఖర్ రెడ్డి తర్వాత వడ్డెరలకు న్యాయం చేసింది రేవంత్ రెడ్డి మాత్రమే**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు.. అఖిలభారత వడ్డెర సంఘం రాష్ట్ర సెక్రటరీ ఆలకుంట్ల రాజు**



**ఆత్మకూరు(ఎం),మే12/క్రైమ్ మిర్రర్:** వైయస్సార్ ఆయంలోనే వడ్డెరలకు న్యాయం జరిగిందని ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రమే వడ్డరులకు సమచిత స్థానం కల్పిస్తూ వారిని గుర్తిస్తూ రాష్ట్ర వడ్డెర కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా గుంజ రేణుక నారాయణను ఎంపిక చేయడం చాలా గొప్ప విషయమని అఖిలభారత వడ్డెర సంఘం రాష్ట్ర సెక్రటరీ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆలకుంట్ల రాజు పత్రికా ప్రకటనలో తెలిపినారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం వడ్డెరులకు న్యాయం చేయించని టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుంజ రేణుక నారాయణ ఎంపికను వ్యతిరేకించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అని ఇలాంటి పనికిమాలిన మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని తెలిపినారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వడ్డెరల యొక్క అభివృద్ధిని కోరుకుంటున్నాడు. వడ్డెరులకు రాజశేఖర్ రెడ్డి తర్వాత ఒక కార్పొరేషన్ పదవి ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యం అయింది అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి మహేష్ కుమార్ గౌడ్ కి,నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశంకి,అఖిల భారత వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మంజల్కర్ కి అఖిల భారత వడ్డెర సంఘం తరఫున రాష్ట్ర కార్యదర్శి ఆలకుంట్ల రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

## ఏకగ్రీవంగా రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా మిట్టపల్లి సంతోష్**



**రామకృష్ణాపూర్, మే 12 (క్రైమ్ మిర్రర్):** రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం స్థానిక సింగరేణి ఠాగూర్ స్టేడియం ఆవరణలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత కమిటీని రద్దు చేస్తూ కొత్త కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా మిట్టపల్లి సంతోష్ వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీలో ప్రధాన కార్యదర్శిగా వేల్పుల కిరణ్ (ప్రజా ప్రతిభ), కోశాధికారిగా కూరపాటి శ్రీనివాస్ (టుడే టీవీ), ఉపాధ్యక్షుడిగా బద్రి సంతోష్ కుమార్ (క్రైమ్ మిర్రర్), సహాయ కార్యదర్శిగా గంజి సతీష్ (అక్షిత) ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా ఎరుకల బుచ్చిబాబు (సిటీ కేబుల్), ఎర్రవెల్లి శ్రీనివాస్ (అక్షర విజేత), పిల్లి రవికిరణ్ (తెలంగాణవాణి), దొలకల సంతోష్ (హైదరాబాద్ ఎస్టేట్), మారేపల్లి సాయి (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్)లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మిట్టపల్లి సంతోష్ మాట్లాడుతూ నిజాయితీతో కూడిన జర్నలిజమే తమ లక్ష్యమన్నారు. పట్టణంలో ఎక్కడ అవినీతి, భూకబ్జాలు జరిగినా వాటిని వార్తల రూపంలో వెలుగులోకి తీసుకొస్తామని తెలిపారు. బాధితుల తరఫున నిలబడి అధికారులను ప్రశ్నించడంలో ప్రెస్ క్లబ్ ముందుంటుందని పేర్కొన్నారు. రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ ఏ ఇతర క్లబ్‌లతోనూ విలీనం కాలేదని, స్వతంత్రంగానే కొనసాగుతోందని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ పేరు చెప్పి కొందరు విహారయాత్రల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి వ్యక్తులతో తమ క్లబ్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. ప్రెస్ క్లబ్ పేరును దుర్వినియోగం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటువంటి వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని పట్టణ ప్రజలు, రాజకీయ నాయకులు, అధికారులను కోరారు. గతంలో సహకరించిన రాజకీయ నాయకులు, వర్తక సంఘాలు, పట్టణ ప్రజలు నూతన కమిటీకి కూడా ఇదే విధంగా సహకరించాలని కోరారు.

# కళ కళ కోసం కాదు ప్రజల కోసం




**ఆత్మకూరు(ఎం),మే12/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం మంగళవారం రోజున మండల కేంద్రంలో తెలంగాణ ప్రజానాట్యమండలి సమావేశం దుప్పలి సరిత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు భూషిపాక నరసింహ, తెలంగాణ ప్రజా నాట్యమండలి జిల్లాప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ హాజరై సంయుక్తంగా వారు మాట్లాడుతూ కళ కళ కోసం కాదు ప్రజల కోసమని నాటి తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం మొదలుకొని నేటి తెలంగాణ మలిదశ ఉద్యమం వరకు ఎందరో కవులు కళాకారులతో పాటు ఉద్యమానికి ఉతమును ఇచ్చారు. ఇలాంటి కవులు, కళాకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కలెక్టర్ ఆఫీసులో పెండింగ్లో ఉన్న అప్లికేషన్ ఫామ్ పై సంతకం చేయాలని, ఇండ్లు లేని నిరుపేద కళాకారులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి, కళాకారులకు పెన్షన్ ఇవ్వాలి గత ప్రభుత్వం విస్మరించిశీది. ఈ ప్రభుత్వమైనా కళాకారులకు ఆర్థికంగా చేయూతనివ్వాలని వారు అన్నారు. ఈనెల 20వ తారీఖున తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,ఆత్మకూరు టౌన్ కార్యదర్శి మజ్జిగ నరసింహ, కళాకారులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. తెలంగాణ ప్రజానాట్యమండలి ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షురాలుగా సంగపాక రేణుక, కార్యదర్శిగా దుప్పిలి సరిత,11 మంది కమిటీ సభ్యులతో ఎన్నుకున్నారు.

# నేడు రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

**-రైతులు సద్వినియోగం చేసుకోవాలి...**

**-చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు**



**చౌటుప్పల్, మే 12, క్రైమ్ మిర్రర్:** రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా నేడు బుధవారం ఉదయం 9:30 గంటల నుండి మండలంలోని చౌటుప్పల్ రైతు వేదికలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాన్ని రైతు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు పత్రికకు ఇచ్చిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మండలంలోని మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కౌన్సిలర్స్, ఏఎంసి డైరెక్టర్స్, పి ఏ సి ఎస్ చైర్మన్,వైస్ చైర్మన్ లు,వివిధ శాఖల అధికారులు హాజరవుతున్నారని తెలిపారు. చౌటుప్పల్ , తంగడపల్లి, జై కేసరం, లింగోజిగూడెం, పంతంగి క్లస్టర్ గ్రామాలలోని రైతులు , వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, రైతులు,ప్రజా ప్రతినిధులు, విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి

**చౌటుప్పల్, మే 12, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో మంగళవారం శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దేవస్థాన ప్రాంగణములో హనుమాన్ పూజ, అభిషేక కార్యక్రమాన్ని గోశిక లలితా చంద్రభూషణ్ కుటుంబ సభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం సామూహిక హనుమాన్ చాలీసాను పఠించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివ భక్త మార్కండేయ దేవస్థానం అధ్యక్షులు బడుగు జయప్రకాష్, ఉపాధ్యక్షులు గోషిక బాలాజీ, ప్రధాన కార్యదర్శి గోశిక బాల నరసింహ, సహాయ కార్యదర్శి గోలి శ్రీనివాస్,బడుగు సుజాత, సాంస్కృతిక కార్యదర్శి బడుగు క్రాంతి కుమార్,ప్రచార కార్యదర్శి కర్నాటి జనార్ధన్, ధర్మకర్తల మండలి సభ్యులు బడుగు శ్రీరాములు, గుర్రం వెంకటేశం, వనం ధనంజయ,గుర్రం పాండురంగ,గోశిక నరసింహ,శ్రీ భావన ఋషి కళానికేతన్ అధ్యక్షులు బడుగు బాలరాజు, ఉపాధ్యక్షురాలు బడుగు సావిత్రి, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజు, కోశాధికారి పోలోజు వెంకట చారి, భక్త బృందము, పుర ప్రముఖులు, భక్తాగ్రేసరులు, ప్రధాన అర్చకులు గంజి నరసింహులు పంతులు, గంజి అనంతరామ కిరీటి,భక్తులు పాల్గొన్నారు.



## నేరాలకు దూరంగా ఉండాలి.. సత్ప్రవర్తనతో మెలగాలి రౌడీ షీటర్లకు రామకృష్ణాపూర్ ఎస్సై జె. శ్రీధర్ హెచ్చరిక

**రామకృష్ణాపూర్, మే 12 (క్రైమ్ మిర్రర్)** సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై జె. శ్రీధర్ హెచ్చరించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి, భవిష్యత్తులో నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రౌడీ షీటర్ల కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, వివాదాల్లో తలదూర్చడం, బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పదేపదే నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడానికీ వెనుకాడబోమన్నారు. రౌడీ షీటర్లు తమ పాత అలవాట్లు విడిచిపెట్టి సాధారణ పౌరుల మాదిరిగా సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనకుండా మంచి ప్రవర్తన కనబరిస్తే, వారి పేర్లపై ఉన్న రౌడీ షీట్ల తొలగింపు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి జీవిస్తూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని ఎస్సై కోరారు.



## శ్రీ కృష్ణ స్కిన్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మే 31 వరకు ఉచితంగా ఓ పి వైద్య సేవలు

### జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరిన చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ యశ్వంత్ తోడేటి




**ఆత్మకూరు(ఎం),మే 12/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని శ్రీ కృష్ణ స్కిన్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈనెల మే 31 వరకు ఉచితంగా ఓ పి వైద్య సేవలు అందిస్తున్నామని ప్రముఖ చర్మ వ్యాధుల నిపుణులు, ఉత్తమ చర్మ వ్యాధుల అవార్డ్ గ్రహీత డాక్టర్ యశ్వంత్ తోడేటి తెలిపారు . ఈ సందర్భంగా డాక్టర్ యశ్వంత్ తోడేటి మాట్లాడుతూ శ్రీ కృష్ణ స్కిన్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మే 31వరకు నిర్వహిస్తున్న ఉచిత ఓపి సేవల్లో సోరియాసిస్, స్కిన్ అలెర్జీ , బొల్లి , తామర , గజ్జి , మొటిమలు , చుండ్రు , నల్లబొంగు , పులిపిర్లు , అనేలు , హెయిర్ లాస్ వారికి అడ్వాన్సుడ్ పి ఆర్ పి చికిత్స , డెర్మపెన్ , హెయిర్ ట్రాన్స్ ప్లాంటేషన్ , పెను కోరుకుడుకు , చర్మంపై ముడుతలను తోలింగించడానికి , చర్మ కాంతి చికిత్స , అవాంఛిత రోమాలు తోలిగించాడానికి , చర్మంపై ఉన్న గుంతలను తోలించడానికి తగిన సలహాలు సూచనలు అందిస్తామని తెలిపారు . ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఉచిత ఓ పి వైద్య సేవలు ఉదయం 10 గంటల నుండి 6 వరకు ఏరియా హాస్పిటల్ పక్కన , పాత డాక్టర్ అజయ్ కుమార్ హాస్పిటల్ బిల్డింగ్ లో , అమర్ నాథ్ కంటి హాస్పిటల్ ఎదురుగా చూడబడును సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 7013333710 అని తెలిపారు .

## అరుణ్ ఉన్నత చదువులకు బీర్ల పౌండేషన్ ఆర్థిక సహాయం

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ



**ఆత్మకూరు(ఎం),మే 12/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కేంద్రంలోని శ్రీ గౌతమ్ హై స్కూల్ నిరుపేద విద్యార్థి కొంపల్లి అరుణ్ కుమార్ ఉన్నత చదువులకు బీర్ల పౌండేషన్ ఆర్థిక సహాయం అందిస్తుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే మంగళవారం నాడు హామీ ఇచ్చారు. అరుణ్ కుమార్ ఎస్ఎస్సి పరీక్షల్లో 600మార్కులకుగాను 563 సాధించి టాఫర్ గా నిలిచారు. నిరుపేద విద్యార్థి ఇంటర్ చదువులకు ఆర్థిక సహాయం కోరుతూ శ్రీ గౌతమ్ హై స్కూల్ కరస్పాండెంట్ మిర్యాల దుర్గా ప్రసాద్ విద్యార్థి తల్లి ఝాన్సీ ఎమ్మెల్యేను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేయడంతో విద్యార్థి అరుణ్ కుమార్ ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించి ఇంటర్ చదువులకు ఆర్థికంగా ఆదుకుంటామని మాట ఇచ్చారు.

## గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్ చైర్మన్ సూదిని రాంరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పకీరతండ గ్రామ ప్రతినిధులు..

**క్రైమ్ మిర్రర్ (రంగారెడ్డి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రానికి నూతనంగా గ్రామపంచాయతీ ట్రిబ్యునల్ చైర్మన్‌గా ఎంపికైన సూదిని రాంరెడ్డి ని మంగళవారం మాడ్గుల మండలం పకీరతండ గ్రామపంచాయతీ సర్పంచ్ శారద శ్రీను, ఉపసర్పంచ్ రాజేందర్, మాజీ సర్పంచ్ కె. జగదీష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. s దావు, ఆర్ ఆర్ సి నాయక్, కె. శ్రీను, ఆర్ నరేందర్, ఆర్ రఘు, కె. జయేందర్, కె సుభాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలు, పంచాయతీ పరిపాలనకు సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు.



# అక్రమంగా వెంచర్లు వేస్తే చర్యలు తప్పవు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)**

అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య మరియు టౌన్ ప్లానింగ్ ఏసీపీ కిరణ్ కుమార్ తెలిపారు.

బడంగ్‌పేట్ సర్కిల్--16 పరిధిలోని బాలాపూర్ ప్రాంతంలోని సర్వే నెంబర్లు 9, 10, 11లలో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్‌పై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. అక్రమ వెంచర్‌లో ఏర్పాటు చేసిన స్తంభాలు, భూగర్భ నీటి ట్యాంకులు, విద్యుత్ స్తంభాలను తొలగించడంతో పాటు అక్రమంగా వేసిన అంతర్గత రోడ్లను ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతులు లేకుండా వ్యవసాయ భూములను అక్రమంగా వెంచర్లుగా మార్చి ప్లాట్ల విక్రయాలకు ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ప్లాట్లు



కొనుగోలు చేసే ముందు సంబంధిత అనుమతులు, లేఅవుట్ ఆమోదాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అక్రమ వెంచర్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు మోసపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, భవిష్యత్తులో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల విషయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. అందువల్ల అనుమతులు లేని వెంచర్లలో ఎవరూ పెట్టుబడులు పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో ఎక్కడైనా అక్రమ లేఅవుట్లు లేదా అనుమతులు లేని వెంచర్లు గుర్తించిన వెంటనే మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలు, అనధికార లేఅవుట్లపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ దినేష్ పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గోలి శ్రీనివాస్ రెడ్డి గిఫ్ట్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(వెల్దండ)** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలానికి చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో ప్రతిభ చాటడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విజేతలను ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహకం అందజేశారు. వెల్దండ కు చెందిన కొమ్ము హన్సిక, అలాగే అఖిల జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ పర్సంటైల్ సాధించి మండలానికి మంచి పేరు తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి వారిని శాలువాలతో సత్కరించి ఆశీర్వదించారు. విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రోత్సాహకంగా తన వ్యక్తిగత నిధుల నుండి ఒక్కొక్కరికి రూ. 8,000 చొప్పున



గిఫ్ట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో సరైన వసతులు లేకున్నా పట్టుదలతో చదివి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విజయం సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన గురుకులంలో ఈ విద్యార్థులు చదివి విద్యార్థులు తమ నైపుణ్యాన్ని, లక్ష్యాన్ని విస్మరించకుండా కష్టపడి చదివి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల వెనుక ఉండి ప్రోత్సహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగయ్య, చంద్రమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** హనుమాన్ జయంతి నీ పురస్కరించుకొని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వారి ఆలయం లోని శ్రీ సంకట విమోచన ఆంజనేయ స్వామి కి మంగళవారం ఉదయం ప్రభాత ఆరాధన , అనంతరం వివిధ ఫల రసాలతో , పంచామృత అభిషేకం ,సింధూరాభిషేకంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి, ఆలయ ప్రదానా అర్చకులు ముడంబై వెంకట రమణా చార్యులు, అర్చకులు డా తులసి వెంకట రమణా చార్యులు ఆధ్వర్యంలో అభిషేకం అనంతరం విశేష అలంకరణ, లక్ష తమలపాకులతో అర్చన కార్యక్రమం ను నిర్వహించారు. అనంతరం స్వామి వారికి మహనివేదన, హారతి మంత్ర పుష్పం,తీర్థ ప్రసాద గోష్ఠి అన్నప్రసాదం వితరణ నిర్వహించారు. పూజలో పాల్గొన్న భక్తులకు స్వామివారి ఫల ప్రసాదం ను అందచేశారు.




ఈకార్యక్రమంలో ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, ఆలయ మాజీ చైర్మన్ ఉమేష్ సింగ్, ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు సానాధి శంకర్ ,హేమంత్ కుమార్, సంజయ్ కుమార్, శ్రీకాంత్ , రవీందర్ రెడ్డి, అనిత గణేష్ , సురేష్ సింగ్ భక్తులు జోగేశ్ కుమార్, కామేశ్వర రావు ,దేవి , లలిత ,రేఖ, సుధారాణి, జయశ్రీ, భాను, శ్రీదేవి, శ్రీనివాస్ , శ్రీనివాసా చారి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అడిగినంత ఇచ్చుకో... తెచ్చింది అమ్ముకో..!

తై బజార్ ను వేలంలో కోట్లు పడడం ఎందుకు...?వ్యాపారులను ఇబ్బందులు పెట్టడం ఎందుకు...?

## తుక్కుగూడ వారపు సంతలో అక్రమ వసూళ్లు...!

అసలు తై బజారుకు కేటాయించిన స్థలం ఎంత....? నిర్వాహకులు వసూళ్లు చేస్తున్న స్థలం ఎంత ...?

వంద రూపాయల నుండి ఐదు వందల వరకు ముక్కు పిండి వసూళ్ళకు పాల్పడుతున్న నిర్వాహకులు

చిరువ్యపారులకు నరకయాతన చూపిస్తున్న తై బజార్ నిర్వాహకులు

బస్ స్టాండును సైతం ఆక్రమించి షాపులను ఏర్పాటు చేస్తున్న వైనం...

తుక్కుగూడ ప్రధాన రోడ్డు ను ఆక్రమించి షాపులు పెడుతున్న వ్యాపారులు

కిలో మీటర్ మేరకు వాహనాలతో ట్రాఫిక్ జామ్ అవుతున్న పట్టించుకొని ట్రాఫిక్ పోలీసులు


అధికారులు వెంటనే స్పందించి తగిన న్యాయం చేయాలని డిమాండ్...!

## నిఘా వ్యవస్థ నిద్రిస్తే.... క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)**

మహేశ్వరం నియోజకవర్గం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో తుక్కుగూడలో రోజురోజుకు పెరుగుతున్న సమస్యలను మాత్రం ఎవరూ పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు తుక్కుగూడలో ట్రాఫిక్ సమస్యలతో వాహనదారులు స్థానిక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం వారపు సంత రోజు వాహనదారులకు స్థానిక ప్రజలకు నరకయాతన కనపడుతుంది. ట్రాఫిక్ తో ప్రజలు వాహనదారులు ఇబ్బంది పడుతున్న ఇంత జరుగుతున్నా ట్రాఫిక్ పోలీసులు గాని జిహెచ్ఎంసి అధికారులు కానీ ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తై బజారు వేలంపాటలో కోట్లు పెట్టి వేలంపాట పాడి ప్రతి సోమవారం తుక్కుగూడ ప్రధాన రోడ్డుమీద ఇరుపక్కల చిరు వ్యాపారస్తులు పెట్టుకున్న షాపుల దగ్గర 100, 200,300, 400 వరకు చెల్లిస్తూ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మరొక విచిత్రం ఏమిటంటే ఏకంగా ఆర్టిసి బస్టాండ్ ని ఆక్రమించి సంత నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయిలో ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు ఆక్రమించి సంత నిర్వహిస్తే ప్రయాణికులు బస్సు ఎక్కడ ఎక్కాలి...? బస్సులు ఎక్కడ ఆపాలి ఆ మాత్రం కూడా అధికారులకు తెలియదా ట్రాఫిక్ పోలీసులు జిహెచ్ఎంసి అధికారులు నిద్రపోతున్నారా...తై బజార్లో వేలం పాట పాడిన వారు బస్టాండ్ రోడ్డు ఏది వారికి అవసరం లేదు ఎక్కడ పెట్టుకున్నా వసూలు చేయడమే వారి లక్ష్యంగా పెట్టుకున్నారు ప్రతి సోమవారం సంతలో ట్రాఫిక్ తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు ట్రాఫిక్ పోలీసులకు తెలిసిన పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.. పోలీసుల ప్రతిరోజు తుక్కుగూడ నుండి మహేశ్వరం గేట్ వరకు వాహనదారులకు చలానా వేయడానికి ట్రాఫిక్ పోలీసులు గుంపులు గుంపులుగా కనిపిస్తారు. కానీ తుక్కుగూడలో ఎంత ట్రాఫిక్ జరుగుతున్న ఒక ట్రాఫిక్ పోలీసు కనిపించరు...? ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ లు క్లియర్ చేయరు. వాహనదారులు స్థానిక ప్రజలు ఇబ్బందులు పడ్డ వారికి అవసరం లేదేమో వారికి కావాల్సింది ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తే ఫోటో కొట్టి వాహనదారులకు చలానా వేయడమే వారి లక్ష్యం ట్రాఫిక్ పోలీసులకు పై అధికారులు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని వారికి కూడా ఒక విధంగా కలిసి వస్తుంది.ఎక్కడ పడితే అక్కడ వమ్వాహనాలు పార్కు చేస్తే ట్రాఫిక్ పోలీసులు ఫోటో కొట్టి ఫైన్ వేస్తారు ఇది వారి యొక్క డ్యూటీ ఇక్కడ నష్టపోయేది వాహనదారుడు ఇబ్బందులు పడేది వాహనదారు ట్రాఫిక్ లో నరకయాతన పడేది వాన దారుడు పూర్తిస్థాయిలో లాభపడేది ట్రాఫిక్ పోలీసులు జిహెచ్ఎంసి అధికారులు స్థానిక ప్రజలు వాహనదారుల జేబులు ఖాళీ.. అధికారుల నిర్లక్ష్యం జిహెచ్ఎంసి అధికారుల మొద్దు నిద్ర కారణంగా ప్రజలు వాహనదారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే అధికారులు ఇప్పటికైనా స్పందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నారు. శ్రీశైలం జాతీయ రహదారి వాహనాలతో రద్దీగా ఉంటుంది రహదారిపై వారపు సంత రోజు ఏ ఒక్కరు కూడా రోడ్డు మీద ఎలాంటి చిరు వ్యాపారాలు లేకుండా చెయ్యాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.






## అల్మాస్ గూడ లో ఘనంగా హనుమాన్ జయంతి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** అల్మాస్‌గూడలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలతో నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక అలంకరణలు, వడమాల సమర్పణ, హారతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ప్రసన్నాంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రామిడి కృష్ణారెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ హనుమాన్ జయంతి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని, శ్రీ ఆంజనేయ స్వామిని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తే ధైర్యం, ఆరోగ్యం, ఐశ్వర్యం కలుగుతాయని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఉపాధి హామీ కార్మికులకు ప్రథమ చికిత్స పెట్టె ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందచేసిన సర్పంచ్ చిన్నం బీరప్ప



**ఆత్మకూరు(ఎం),మే12/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పలపహాడ్ గ్రామం మంగళవారం రోజున గ్రామ సర్పంచ్ చిన్నం బీరప్ప ఉపాధి హామీ కార్మకులకు ప్రథమ చికిత్స పెట్టె(ఫస్ట్ ఎయిడ్ బాక్స్) మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నీలిగొండ శ్రీనివాస్,ఫీల్డ్ అసిస్టెంట్ సాయిరెడ్డి రాధిక, ఆశ వర్కర్ లోడె ధనమ్మ, కారోబార్ కడకంచి ఆంజయ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు....

**కొండాపూర్ క్రైమ్ మిర్రర్ :** హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజు కొండాపూర్ శ్రీ రామ్ నగర్ లో శ్రీ రామ్ నగర్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతి అత్యంత వైభవంగా నిర్వహించారు కాలనీ వాసులు, యువత, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి భావంతో హనుమాన్ జయంతి నిర్వహించి శ్రీ ఆంజనేయ స్వామివారి కృపాకటాక్షాలను పొందారు.



# దొంగల ముఠా అరెస్ట్



**- పలు జిల్లాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా దొంగల ముఠా అరెస్ట్ చేసిన చిట్యాల పోలీస్**

**- ఇద్దరు నిందితులు అరెస్ట్, (సుమారు మొత్తం10 లక్షల విలువ )గల చోరీ సొత్తు స్వాధీనం.నల్లగొండ డిఎస్పీ కె.శివరాం రెడ్డి**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** జిల్లాలో ఆస్తి సంబంధిత నేరాలను అరికట్టేందుకు నల్గొండ జిల్లా పోలీసులు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా చిట్యాల పోలీసులు మరో విజయాన్ని నమోదు చేశారు. పలు జిల్లాల్లో వరుస చోరీలు, వాహన దొంగతనాలు, ఆలయ చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్‌జిల్లా నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి భారీ మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆస్తి సంబంధిత నేరాల నియంత్రణపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఈ క్రమంలో తేది 12.05.2026 తెల్లవారుజామున చిట్యాల రైల్వే స్టేషన్ ఎక్స్‌రోడ్ వద్ద చిట్యాల ఎస్.ఐ ఎం. రవికుమార్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు.

చిట్యాల పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 131/2026 యు/ఎస్ 305(బి) బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.విచారణలో వారు పలు జిల్లాల్లో జరిగిన చోరీ కేసులకు సంబంధించి సంచలన విషయాలు వెల్లడించారు.నిందితులు వివరాలు1) నీలపు నీలయ్య, గా/శీ రామారావు, వయస్సు 26 సంవత్సరాలు, నివాసం: కండ్లకోయ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.2) బత్తిని నరేష్ అలియాస్ లల్లీ నరేష్, గా/శీ విఠల్, వయస్సు 29 సంవత్సరాలు, నివాసం: ఇస్నాపూర్, పటాన్ చెరువు, సంగారెడ్డి జిల్లా.కేసు వివరాలు విచారణలో నిందితులు హైదరాబాద్, మేడ్చల్, దుండిగల్, అమీన్‌పూర్, సంగారెడ్డి మరియు చిట్యాల ప్రాంతాల్లో పలు చోరీలకు పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది. పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపిన ద్విచక్ర వాహనాలను హ్యాండిల్ లాక్‌లు విరగ్గొట్టి లేదా డూప్లికేట్ తాళాలతో స్టార్ట్ చేసి దొంగిలించేవారని, అలాగే తాళం వేసిన ఇళ్లు మరియు దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని చోరీలు చేసేవారని తెలిపారు.నిందితుడు నీలపు నీలయ్య బీకాం కంప్యూటర్స్ పూర్తి చేసి ఒక లాజిస్టిక్స్ కంపెనీలో సూపర్‌వైజర్‌గా పనిచేసేవాడు. విలాసాలకు అలవాటు పడి గతంలో చోరీ సొత్తు కొనుగోలు, విక్రయాల కేసులో జైలుకు వెళ్లిన తరువాత ఉద్యోగం కోల్పోయి మద్యానికి బానిసైనట్లు విచారణలో వెల్లడైంది. మరో నిందితుడు బత్తిని నరేష్ కూలీ పనులు చేస్తూ జీవించేవాడు. ప్రమాదంలో గాయపడి కుటుంబ సమస్యలతో మానసికంగా కృంగిపోయి చెడు వ్యసనాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడినట్లు తెలిసింది.

గతంలో వాహన చోరీ కేసులో జైలుకు వెళ్లిన నరేష్‌కు చర్లపల్లి జైలులోనే నీలయ్యతో పరిచయం ఏర్పడింది. విడుదలైన తరువాత వీరు ఇద్దరూ కలిసి పటాన్ చెరువులో గది అద్దెకు తీసుకుని ముఠాగా ఏర్పడి వరుస చోరీలకు పాల్పడ్డారు.దొంగిలించిన వాహనాలు, బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులను వెంటనే అమ్మకుండా అద్దె గదిలో దాచిపెట్టి, సరైన సమయం చూసి విక్రయించాలని ప్లాన్ చేసి చివరకు ఈ రోజు చిట్యాల వద్ద నిర్వహించిన తనిఖీల్లో దొంగిలించిన యాక్టివాపై తిరుగుతూ పట్టుబడగా నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సొత్తు : ఆరు మోటర్ సైకిల్స్ , ఆలయంలో చోరీ చేసిన దుర్గాదేవి, సింహం పంచలోహ విగ్రహాలు, సుమారు 5 గ్రాముల బంగారు వస్తువులు, ఎమ్ఐ స్మార్ట్ టీవీ, ౨ లెనోవా లాప్టాప్ (మొత్తం సుమారు వాటి విలువ 10 లక్షలు)ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ప్రజలు తమ వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న చిట్యాల ఎస్.ఐ ఎం. రవికుమార్ మరియు పోలీసు సిబ్బందిని డీఎస్పీ కె. శివరాం రెడ్డి అభినందించారు.









**దేశ ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ విజయ వంతమైన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావును కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ వారిని శాలువాతో సత్కరించిన బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**

## మహాదేవపూర్ మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**- జై శ్రీరామ్ నినాదాలతో మర్మోగిన హనుమాన్ ఆలయాలు**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని శివాకేశవ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ చారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హనుమాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆంజనేయ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులతో స్వామివారిని ప్రార్థించి కుటుంబ సౌఖ్యం, గ్రామ శ్రేయస్సు కోరుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ అనుబంధ దేవాలయమైన కట్ట మీద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆలయ అర్చక స్వాములు స్వామి వార్లకు చందనం, తైలాభిషేకం,అభిషేకాలు నిర్వహించి, తమలపాకులతో ప్రత్యేకంగా అలంకరించారు. వడపప్పు, బెల్లం పాయసం నైవేద్యాలుగా సమర్పించారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసారు.

## దేశాభివృద్ధి కోసం ప్రధాని మోడీ సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలి



గండిపేట(క్రైం మిర్రర్): దేశాభివృద్ధి కోసం ప్రధాని నరేంద్రమోడీ సూచిస్తున్న మార్గాలను ప్రతి భారతీయుడు తప్పనిసరిగా పాటించాలని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్‌ముదిరాజ్ అన్నారు. దేశాభివృద్ధి చెందిన భారతంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని తెలిపారు. పెట్రోల్, డిజిల్ వినియోగాన్ని తగ్గించి ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని, ప్రతి ఇంటిపై సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత అని, సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. డిజిటల్ లావాదేవీలను విస్తృతంగా వినియోగించడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా దేశీయ పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందని ఆయన తెలిపారు. పేద, మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

**బీఆర్ఎస్వీ నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో**

**కేంద్ర మంత్రి బండి సంజయ్, భగీరథ్ లకు వ్యతిరేకంగా నినాదాలు.. చిత్ర పటాల దహనం**

**బాధితురాలికి న్యాయం చేయాలి బిఆర్ఎస్వి నాయకుల డిమాండ్**

**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ (నేరేడుచర్ల)** మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన బండి సాయి భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేయాలని బిఆర్ఎస్వీ విద్యార్థి, యువజన విభాగం నాయకులు డిమాండ్ చేశారు. నేరేడుచర్ల చౌరస్తాలో భగీరథ్ చిత్రపటాలు దహనం చేసి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కు, ఆయన కుమారుడు భగీరథకు వ్యతిరేకంగా నేతలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ మైనర్ బాలికను లైంగిక వేధింపులకు గురిచేసిన ఘటనలో పోక్సో చట్టం కింద కేసు నమోదు కావాల్సి ఉండగా, దానిని హనీ ట్రాప్‌గా మార్చి కేసును నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇందుకు రాష్ట్రంలో బీజేపీ-కాంగ్రెస్ ఒక్కటే అని వస్తున్న ఆరోపణలు నిజమవుతున్నాయనీ, బండి సంజయ్ తన అహంకారాన్ని



తగ్గించుకోవాలన్నారు. ఈ ఘటనకు బాధ్యత వహించి ఆయన వెంటనే తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించి బండి సాయి భగీరథను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు.బాధిత బాలిక కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేంత వరకు ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు ఎండీ షోయబ్ నియోజకవర్గ మాజీ విద్యార్థి విభాగం అధ్యక్షులు పల్లెపంగ నాగరాజు, పెరుమాళ్ళ సతీష్ కుమార్ ,తకెళ్ళ నాగార్జున, షేకే నాగుల్ మీరా, మాతంగి సతీష్ కుమార్ ,పోలే అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.